

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## బుచ్చి మున్సిపాల్టీ అభివృద్ధిపై చర్చించిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి



**బుచ్చి జూన్ 29 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాల్టీని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె కమిషనర్ రమణబాబును పలు విషయాలు ప్రశ్నిం చారు. మున్సిపాల్టీ యాక్షన్ ప్లాన్ ఉందా అని ప్రశ్నించగా కమిషనర్ లేదు మేడమ్ నేను వచ్చి మూడు నెలలు మాత్రమే ఎలక్షన్ సమయంలో మమ్మల్ని ఇక్కడకు బదలీ చేశారు. మీ ఆదేశాను సారం వెంటనే యాక్షన్ ప్లాన్ రెడీచేస్తామని చెప్పారు. నుడా పరిధిలో ఏఏ పనులు జరిగాయని ఆమె ప్రశ్నించగా ఆపనుల విషయం నాకు తెలియదు. నేను రాకముందు ఆపనులు జరిగాయాని ఆమె చెప్పారు. నుడా పనుల లో జరిగిన కాలువల నిర్మాణంలో ఏమైనా మార్పులు చేర్పులు వుంటే వాటిని సరిచేయాలని ఆమె సూ చించారు. ఖాజనగర్ ప్రాంతంలో పందుల బెడద ఎక్కువగా ఉందని నాయకులు చెప్పగానే వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పందుల సమస్య వెంటనే పరిష్కరించాలని సూచించారు. బస్టాండ్ సెం టర్‌లో మహిళలకు టాయిలేట్‌కి వెళ్లాలంటే చాలా ఇబ్బందిగా ఉందని చెప్పగా దానిని కూడా పరిష్క రించాలని ఆమె సూచించారు. అనంతరం రికార్డులు పరిశీలించారు. ఆమె వెంట మండల పార్టీ అధ్యక్షులు ఎంవి శేషయ్య, బత్తల హరికృష్ణా, వింజం రామానాయుడు. మైనార్టీ నాయకులు బచ్చాభాయి, చేనేత సొసైటీ మాజీ అధ్యక్షులు తాళ్ళ నరసింహస్వామి, బండ్ల కొండయ్య, నాయకులు, కార్యకర్త లు, మున్సిఫల్ సిబ్బంది తదితరులున్నారు.

### ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే ఇంటూరి



**కందుకూరు, జూన్ 29. ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును శనివారం కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకలిశారు. ఉండవల్లి లోని చంద్రబాబునాయుడు నివాసంలో సిఎంను కలిసి నియోజకవర్గంలోని సమస్యలను గురించి వివరించారు. వాటి పరిష్కారానికి సంబందించిన విషయమై సిఎం తో చర్చించారు.

### పిన్షన్ల పంపిణీని విజయవంతం చేయండి



**కోవూరు జూన్ 29 ప్రభాతవార్త** జులై 1 చేపట్టనున్న పెన్షన్ పంపిణీని సమర్ధవంతంగా నిర్వహించాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. శనివారం విపిఆర్ నివాసంలో నియోజకవర్గ పరిధిలోని 5 మండలాలకు సంబంధించిన ఎంపిడిఒలు, విఐపిఆర్‌డిలతో ప్రత్యేక సమీక్ష నిర్వహిం చారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతు ముఖ్యంగా ఈ పెన్షన్ల పంపిణి విషయంలో సచివాలయ సిబ్బందిని సమన్వయం చేసుకొని స్ధానిక నాయకుల సహకారంతో ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మండల అధికారులు సచివాలయం సిబ్బందితో గ్రామాల వారిగా బృం దాలను ఏర్పాటు చేసుకొని స్ధానిక నాయకుల పర్యవేక్షణలో ఈ పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రణాళిక బద్దంగా అమలు చేయాలన్నారు. చంద్రబాబు నాయకత్వంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పెన్షన్ల పంపిణిలో నిర్లక్ష్యంగా వ్యవహారిస్తే సహించేది లేదని ఎమ్మెల్యే ఈ సందర్బంగా పేర్కొన్నారు. లబ్దిదారుల అవసరాలు దృష్టిలో పెట్టుకొని వీలు అయినంత వరకు ఒక్క రోజులోనే ఈ పంపిణి కార్యక్రమాన్ని పూర్తి చేసేలా తగు చొరవ తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ సమీక్షా సమావేశంలో కోవూరు నియోజకర్గం పరిధిలోని 5 మండలాల ఎంపిడిఒలు, విఐపిఆర్‌డిలు, బుచ్చి కమీషనర్ తోపాటు పార్టీ సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి తదితరులున్నారు.

### లోక్ అదాలత్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి




**కోవూరు, జూన్ 29 ప్రభాతవార్త : :** పెండింగ్ కేసుల పరిష్కారానికి కోర్టు చుట్టూ తిరుగుతూ కక్షిదారులు విలువైన కాలాన్ని వృథా చేసుకోకుండా రాజీకి వీలు పడే కేసులను లోక్ అదాలత్‌లో సులువుగా పరిష్కరించుకోవచ్చని సీనియర్ సివిల్ జడ్జి పి. చైతన్య అన్నారు. కోవూరులోని కోర్టు ప్రాంగణంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లోక్ అదాలత్‌లో పరిష్కారమయ్యే కేసులకు పూర్తిస్థాయిలో చట్టభద్రత కూడా ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని కక్షిదారులు ఈ లోక్ అదాలత్‌లో రాజీకి వీలుపడే కేసులన్నింటినీ పరిష్కరించుకోవచ్చని సూ చించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జుడీషియన్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జె. కాత్యాయని లోక్ అదాలత్‌కు సంబంధించిన పలు విషయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు పి. స్టాలిన్‌బాబు, సాయి స్వరూప్, న్యాయవాదులు, తదితరులు ఉన్నారు.

### ఘనంగా కార్పొరేషన్ లో ఉద్యోగుల పదవి విరమణలు



**నెల్లూరు కార్పొరేషన్, జూన్ 29, ప్రభాతవార్త:** నెల్లూరు కార్పొరేషన్ లోని ఇంజనీరింగ్ విభాగంలో సుమారు 35 సంవత్సరాలు పై బడి వివిధ విశిష్ట సేవలు అందించిన జి. మోసెస్, వి. శ్రీనివాస రావు, ఎ స్. యేసుబు, షేక్. దస్తగిరి, ఇ. బాలయ్య, ఎం. వెంకటస్వామి, ఎ. కమలమ్ములు సాయంత్రం ఉద్యోగులకు ఘనంగా పదవి వరమణ సన్మానసభ కార్యక్రమం చేపట్టారు. శనివారం సాయంత్రం కార్పొరేషన్ కమాండ్ కంట్రోల్ హాల్‌లో ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫ్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు దద్దోలు చక్రపాణి, ఇంజనీరింగ్ విభాగం వారు సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు మేయర్ స్రవంతి, గా డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, సూపరింటెండెంట్ ఇంజినీర్ సంపత్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ లు టి. ఎస్. శ్రీనివాస సంజయ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ మిగిలిన శేషాజీవితాన్ని మీరందరూ సంతోషంగా గడపాలని కోరుకుంటున్నానని తెలియజేశారు. రిటైర్మెంట్ అయినా తరువాత వారికి రావాల్సిన బెనిఫిట్స్ ను వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఇంజనీరింగ్ విభాగంలోని డ్రైనేజీ సెక్షన్ లో ఇష్టంగా పనిచేశారని కొనియాడారు. రిటైర్మెంట్ అవుతున్నారంటే నేను చాలా బాధపడుతున్నాని చెప్పారు. మీకు ఇంజనీరింగ్ విభాగం నుండి అన్ని సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పదవి విరమణ పొందిన వారికి ముఖ్య అతిధులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మినిస్ట్రియల్ అసోసి యేషన్ అధ్యక్షులు పి. శ్రీనివాసులు, అన్ని విభాగాల ఉద్యోగులు, సిబ్బంది బంధుమిత్రులు పాల్గొన్నారు.

### జిల్లాలో సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదిక : కలెక్టర్



**నెల్లూరు అర్బన్, జూన్29, ప్రభాతవార్త** ప్రజల సమస్యలను పరిష్కరించడం కోసం ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కర వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 24న రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని, జూలై1 తేదీ సోమవారం ఉదయం 10గంటల నుండి నెల్లూరు కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రజలు నుండి అర్జీలు స్వీకరిస్తామని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను పరిష్కారం చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు.

### మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి ఆలయంలో మొక్కులు తీర్చుకున్న ఎమ్మెల్యే కావ్య



**కావలి, జూన్ 29 ప్రభాతవార్త** మంత్రాలయంలోని శ్రీ రాఘవేంద్ర స్వామి ఆలయంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి(కావ్యకృష్ణారెడ్డి) కుటుంబ సమేతంగా వెళ్లి స్వామి వా రిని దర్శించుకున్నారు. ఆలయంలో మొక్కులు తీర్చుకున్నారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. స్వామి వారి పల్లకీ సేవలో ఎమ్మె ల్యే కావ్య, ఆయన సతీమణి లత దంపతులు పాల్గొన్నారు. స్వామి వారి పల్లకీ మోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## సమస్యలు రాకుండా చర్యలు



నెల్లూరు అర్బన్, జూన్29, ప్రభాతవార్తజిల్లాలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ అధికారులను ఆదేశించారు. శనివారం స్ధానిక జిల్లా పరిషత్ కార్యాలయంలో చైర్‌పర్సన్ జిల్లా పరిషత్ స్థాయి సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ జిల్లాలో త్రాగునీటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాలో పూర్తిచేసిన త్రాగునీటి పథకాలను వెంటనేగుత్తెదారులకు బిల్లులె చెల్లించాలని అధికారులు ఆదేశించారు. జిల్లాలో గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధులతో చేపట్టిన పనులు పూర్తి చేయాలని అధికారులకు చెప్పారు. జాతీ యు ఆధి హామీ పథకం నిధులతో చేపట్టిన పనులకు బిల్లులు చెల్లించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో వ్యవసాయ సీజన్ నాటికి ఇరిగేషన్ ట్యాంకులు, కాలువలు పనుల మరమ్మత్తులు వెంటనే పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. పంచాయతీరాజ్‌శాఖ ద్వారా చేపట్టిన ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల పనులు పూర్తి చేయాలని అధికారులకు చెప్పారు. పూర్తిచేసిన పనులు బిల్లులు చెల్లించాలన్నారు. ఈ సమావేశంలో కలువాయి జడ్పీటీసీ సభ్యులు అనిల్‌కుమార్‌రెడ్డి, ఓబిలీ జడ్పీటీసీ రవీంద్రరాజు, వింజమూరు జడ్పీటీసీ బాలకృష్ణారెడ్డి, కొండాపురం జెడ్పీటీసీ వెంకట్రావు, దొరవారిసత్రం జెడ్పీటీసీ రమేష్, దుత్తలూరు జడ్పీటీసీ లక్ష్మీకాంతమ్మ, కో ఆప్షన్ సభ్యులు అల్లాభక్షు, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ చిరంజీవి, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ వెంకట్రావు, పంచాయతీరాజ్ ఎస్. ఇ అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వేపల్లిలో దందాలు మొదలయ్యాయి : మాజీ మంత్రి కాకాణి



**నెల్లూరు రూరల్, జూన్ 29, ప్రభాతవార్త** సర్వేపల్లిలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన నెల రోజులలోనే, సోమిరెడ్డి తన అవినీతి కార్యకలాపాలను వేగంగా విస్తరిస్తున్నాయని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి విమర్శించారు. చట్టప్రకారం అన్ని అనుమతులున్న లే అవుట్ యజమానులను బెదిరించి, భారీగా వసూళ్లకు చేస్తున్నారని ఆరోపించారు. ఏపీ జెన్కో యాష్ పాండ్ నుండి నిబంధనలకు విరుద్ధంగా బూడిదను తరలిస్తూ సోమిరెడ్డి, ఆయన కొడుకు రాజగోపాల్ రెడ్డి సొమ్ము చేసుకుంటున్నారన్నారు. సోమిరెడ్డి కృష్ణపట్నం కంటైనర్ టెర్మినల్ విషయంలో వాస్తవాలను వక్రీకరిస్తూ, నోటికొచ్చిన అబద్ధాలు చెబుతున్నారన్నారు. కృష్ణపట్నం కంటైనర్ టెర్మినల్ విషయంలో వైకాపా విధానాలను విమర్శిస్తున్న సోమిరెడ్డికి దమ్ము ధైర్యం ఉంటే, విచారణ జరిపించి అక్రమాలు వవెలికి తీయాలని ఆయన సవాల్ విసిరారు. కాకాణికి కళ్ళు కనబడటం లేదు, కంట్లో చుక్కలు వేసుకోవాలని సూ చించే సోమిరెడ్డికి, పగలు పర్యటనకు వెళ్లేటప్పుడు తాను చుక్క వేసుకోకుండా వెళ్లితే మంచిదని సూచించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వారి ఆస్తులను, రాజశేఖర్ రెడ్డి విగ్రహాలను, అభివృద్ధి శిలాఫలకాలను ధ్వంసం చేసేవారు తిరిగి వారే వాటినన్నింటిని పునరుద్ధరించే రోజు వస్తుందని, గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. నెల్లూరు మాగంట లేఔట్‌లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడిన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అవినీతి వ్యవహారాలు బాగా జ్వర అందుకున్నాయని విమర్శించారు. సోమిరెడ్డి 20 సంవత్సరాల తర్వాత శాసనసభ్యుని హోదాలో కృష్ణపట్నం పోర్టుకు వెళ్లి, కంటైనర్ గురించి అర్థరహిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. కంటైనర్ టెర్మినల్ తరలిపోవడానికి కారణం మేముంటూ సోమిరెడ్డి మాట్లాడుతుండడం సరికాదన్నారు. కంటైనర్ వెజల్స్ వస్తున్నాయని కృష్ణపట్నం పోర్టు యజమాన్యం చెబుతుంది. పోర్టు యాజమాన్యం కంటైనర్ టెర్మినల్ మూయలేదని చెప్తున్నా సోమిరెడ్డి నానా రకాల మాటలు మాట్లాడుతున్నాడు. గోవర్ధన్ రెడ్డికి కళ్లు కనిపించడం లేదేమో, చుక్కలు మేసుకొని చూడాలని సోమిరెడ్డి వ్యాఖ్యానించడం హాస్యాస్పదం. సోమిరెడ్డి నేను కళ్లలో చుక్కలు వేసుకోవాల్సిన అవసరం లేదు. నువ్వు నిన్నటి లాగా చుక్క వేసుకొని పగలు బయటకు ఎక్కడకు వెళ్లవద్దని సలహా ఇచ్చారు. అధికార పార్టీలో ఉన్న సోమిరెడ్డికి ధైర్యం ఉంటే, కంటైనర్ టర్మినల్ విషయంలో ఏదైనా పొరపాటు జరిగి ఉంటే విచారణ జరిపించి, నిజాలు బయటపెట్టాలని తెలిపారు. సోమిరెడ్డి ప్రకటనలకే పరిమితమవుతూ అవినీతి సంపాదనలో మునిగి తేలడం సరికాదు. దేని కోసం ఆదాని కాళ్లు పట్టుకుంటానంటున్నాడో ప్రజలకు తెలియడం లేదు. ఎన్నికల్లో కలెక్టర్ కోసం అందరి కాళ్లు పట్టుకున్న సోమిరెడ్డి, ఇప్పుడు ఏ అవసరాల కోసం ఆదాని కాళ్లు పట్టుకుంటానంటున్నాడో ప్రజలకు తెలియజేయాలి కలెక్షన్ కోసం కాళ్లు పట్టుకునేందుకు వెళ్తాడో, ప్రజల అవసరం కోసం వెళ్తాడో స్పష్టత లేదు అన్నారు. అధికారంలోకి వచ్చిన ఈ నెల రోజులలో నువ్వు అవినీతి సొమ్ము సంపాదించలేదని దేవునిపై ప్రమాణం చేయడానికి సిద్ధమా అని ప్రశ్నించారు. అధికారం శాశ్వతంగా ఉంటుందని తేదేపా నాయకులు విర్రవీగుతున్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ నాయకుల దౌర్జన్యాలు ఎక్కువయ్యాయి. తెలుగుదేశం నాయకులు ఉడత బెదిరింపులకు భయపడేది లేదన్నారు.

## కారుతో సహా 12 ఎర్రచందనం దుంగలు పట్టివేత

### పరారైన స్మగ్లర్లు

**రాపూరు, జూన్29ప్రభాతవార్త** జాతీయ రహదారి 565పై రాపూరు మండలంలోని పెంచలకోన సమీపంలో రాపూరు పోలీసులు ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తున్న కారును, అందులోని 12 ఎర్రచందనం దుంగలను శనివారం తెల్లవారుజామున స్వాధిన పరుచుకున్నారు. ఇందుకు సంబందించిన వివరాలను సిఐ సుబ్రమణ్యం, ఎస్ఐ మాల్యాద్రీలు విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. హైవేపై గస్తీ తిరుగుతున్న పోలీసు సిబ్బందికి కడప జిల్లా వైపు నుండి వేగంగా వస్తున్న కర్నాటకా రిజిస్ట్రేషన్‌కలిగిన కారును అనుమానంతో వెంబడించగా పెంచలకోన మలుపు వద్ద కారు రోడ్డు మార్జిన్ దాటి ముళ్ల చెట్ల లోకివెల్లడంతో స్మగ్లర్లు కారును వదిలి పరారైనారన్నారు. వాహనాన్ని తనిఖీ చేయగా అందులో రూ. 3లక్షల విలువైన12 ఎర్రచందనం దుంగలను గుర్తించి స్వాధీనం చేసుకున్నామన్నారు. స్మగ్లర్ల కోసం ప్రత్యేకంగా రెండు టీమ్‌లు ఏర్పాటు చేసామని తెలిపారు. ఈ మేరకు కేసు నమొదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.




## పూర్ణకుంభంతో ఎమ్మెల్యే అనిరుథ్ రెడ్డికి ఘన స్వాగతం



దుత్తలూరు, జూన్29, ప్రభాతవార్త నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం దుత్తలూరు మండలంలోని నర్రవాడలో వేంచేసియున్న మెట్టప్రాంత ఆరాధ్య దైవం శ్రీ వెంగమాంబ పేరంటాలు అమ్మవారిని తెలంగాణ రాష్ట్రం నిజామాబాద్ జిల్లా జద్చర్ల నియోజకవర్గం శాసనసభ్యులు జనంపల్లి అనిరుథ్‌రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పలువురు ఆయనను కమిటీ సభ్యులు శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో జద్చర్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పోటీ చేసి విజయం సాధించాలని శ్రీ వెంగమాంబ తల్లికి మొక్కుకున్నానని, ఆ మొక్కులు ఇప్పుడు తీర్చుకున్నానని తెలిపారు. నరవాడపంచాయతీలోని ఉలవవారిపాలెం వెంగమాంబ సేవా సమితి వారికి నిత్యాన్నదానం కొరకు లక్ష రూపాయల విరాళంగా సమర్పించిన విరాళదాతగా ఆయన ఉన్నారని స్ధానికులు తెలిపారు. అంతేకాకుండా ఆయన నెల్లూరు జిల్లాలో సుపరిచత సీనిరయ్ రాజకీయ నాయకుడైన నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి మనవడేననిఆయనఅన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలు సకల సంతోషాలతో ఎటువంటి విపత్తులు సంభవించకుండా సుఖ, శాంతులతో ఉండాలని కోరుకున్నానని తెలిపారు. ఇందులో భాగంగా ఈయన వెంట నెర్రవాడ ఎంపిటిసి మాదాల రామచంద్ర, నర్రవాడ మాజీసర్పంచ్ మల్లపాటి గురవయ్యనాయుడు, నెల్లూరు జిల్లా భారతీయ జనతాపార్టీ యువమోర్చ ఉపాధ్యాక్షులు మేకపాటి మాల్యాద్రి నాయుడు, జనంప్లి దుశ్వంత్‌రెడ్డి, పంజం సందీప్‌రెడ్డి, వంశీరెడ్డి, అనిల్‌రెడ్డి, నాయకులు మాదాల తిమ్మయ్య, మాదాల చిన్నతిమ్మయ్య, పాల్గొన్నారు.

## ఉదయగిరిలో గుప్తనిధుల ముఠా గుట్టురట్టు



**ఉదయగిరి, జూన్29, ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరి దుర్గం కొండమీద గుప్తనిధుల ముఠా గుట్టు రట్టుచేసిన ఉదయగిరి అటవీశాఖ అధికారులు. ఉదయగిరి అటవీశాఖ రేంజ్ అధికారులు నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా ఉదయగిరి కొండమీద అపరిచితుల కదలికలు అనుమానాస్పదంగా ఉన్నాయని వచ్చిన పక్కా సమాచారంతో తమ సిబ్బందితో కలిసి శుక్రవారం రాత్రి దుర్గం కొండమీద ఉన్న పెద్దమసీదు అశ్వశాల కొలను పరిసర ప్రాంతాల్లో కూంబింగ్ నిర్వహించామని తెలిపారు. శనివారం ఉదయం కొలనుకు కుడివైపున 30అడుగుల మేర గుంతలు తవ్వి ఉండటం గమనించామని, కొండారాళ్లను తొలగించే క్రమంలో గుప్తనిధుల ముఠా జిలేటిన్ స్టిక్లను వాడారని పెట్రోల్‌తో పనిచేసే డ్రిల్లింగ్ మిషన్ రెండు కనుగొనడం జరిగిందని తెలిపారు. ఎక్కడా కూడా ఉదయగిరి కొండమీద పరిసర ప్రాంతాల్లో కూడా ఇలాంటి చట్టవ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తే ఉపేక్షించే ప్రసక్తే లేదని గట్టిగా హెచ్చరించారు. సమాచారం తెలిసన ఎవరైనా తమకు తెలియజేస్తే వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. కానీ కొంతమంది స్థానికులు తెలియజేసిన సమాచారం ప్రకారం గుప్తనిధుల ముఠా ఉదయగిరి కొండప్రాంతాల్లో గతరెండు, మూడు నెలలుగా సాగుతుందని, ప్రజలకు వినిపించకుండా జిలేటిన్ స్టిక్సు మిషన్ శబ్దాలను వినపడకుండా జాగ్రత్త వహిస్తున్నారు అంటే వారు ఎంత ఆరితేరి ఉన్నారో అధికారులు గమనించాలని వారు కోరుతున్నా రు. ఉదయగిరికి సంబంధించిన ప్రజలు మాత్రమే కాకుండా చుట్టుపక్కల నుండి ఎంతోమంది పెద్దమసీదు, ఆస్వశ్శాల, చిన్న మసీదు కొలను తదితర ప్రాంతాలను చూడటానికి పర్యాటకులుగా వస్తూ ఉంటారని ముఖ్యంగా మహిళలు, పిల్లలు ఎక్కువగా వచ్చే ప్రాంతాల్లో ఇలాంటి గుప్తనిధులు ముఠావల్ల వారికి ఏదైనా హాని జరిగే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతస్థాయి అధికారులు పటిష్టమైన పర్యవేక్షణ ఏర్పాటు చేయాలని ఇలాంటి ముఠాలు పెట్రేగిపోకుండా తగిన చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరు తున్నారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉదయగిరిలో ఎదేచ్ఛగా అక్రమ ఇసుక దందా



**ఉదయగిరి, జూన్29, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన ఉదయగిరిలో అక్రమ ఇసుక రవాణా దందా యదేచ్ఛగా సాగుతున్న అధికారులు నిమ్మకు నీరుఎత్తినట్లు ప్రవర్తించడం స్ధానికులకు పలు అనుమానాలు కలుగుతున్నాయి. ఉదయగిరి సమీపంలోని మసీదుపల్లి, తిరుమలాపురం నుండి యదేచ్ఛగా వాగులలో నుండి అక్రమంగా ఇసుకను తవ్వి పర్యావరణాన్ని పాడుచేస్తూ ఇసుక మాఫియా చేస్తున్న ఆగడాలను అధికారులు అడ్డుకోలేకపోతున్నారు. సెబ్ అధికారులు తమ కళ్ళఎదుట ఇసుక మాఫియా చేస్తున్న అక్రమ ఇసుక దందాను అడ్డుకోకపోవడంపై అధికారులు తగిన విచారణ చేపట్టాలని స్ధానికులు కోరుతు న్నారు. స్ధానిక ప్రజలు, గ్రామస్తులు ఎన్నిసార్లు అధికారుల దృష్టికి ఈ విషయం తీసుకుని వెళ్లినా ఫలితం లేకుండా పోతుందని ఇసుక మాఫియాకు అధికారులకు మధ్య ఎలాంటి లోపకారి ఒప్పందముందో తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు తాము నెలనెల మామూలు ఇస్తున్నామని మేము ఊరికనే తోలుకో వడం లేదని కొంతమంది డ్రైవర్లు చెప్పడం ఉన్నత అధికారులు గమని ంచాలని తెలిలపారు. ఉదయగిరిలో ఉన్నతస్ధాయి అధికారులు తగిన స్ధాయిలో విచారణ జరిపితే అక్రమ ఇసుక దందాతోపాటు బెల్టు, మందు షాపులు అక్రమ మట్టి మాఫియా మరింతగా వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని స్ధానిక ప్రజలు తెలిపారు.

# ఘనంగా కేశవులు 16 వవర్ధంతి వేడుకలు



**కలువాయి జూన్ 29 ప్రభాతవార్త :** బలిమెల వద్ద మావోయిస్టుల దాడిలో అమరుడైన కలువాయి వాసి పోలీసు (గ్రేహౌండ్స్) కానిస్టేబుల్ అనకర్ల కేశవులు 16 వవర్ధంతి వేడుకలను కుటుంబ సభ్యులు మండల పోలీస్ శాఖ ఆద్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బ ంగా స్ధానిక బస్టాండ్ సెంటర్‌లో పోలీసుల అమరవీరుల స్ధూపం వద్ద కేశవుల చిత్రపటానికి పూలమాల వేసి కలువాయి ఎస్ఐ అయ్యప్ప నివాళులర్పించారు. అదే విధంగా కేశవులతోపాటు 33 మంది పోలీసు అమరవీరులను చేసిన త్యాగాన్ని గుర్తు చేసుకుంటు ఈ సందర్బంగా ఎస్ఐ అయ్యప్ప మాట్లాడారు. ఈకార్యక్రమంలో కేశవులు తల్లిదండ్రులు, అనకర్ల పెంచలమ్మ ,చెన్నయ్య, కుటుంబసభ్యులు పోలీస్ సిబ్బంది, కేశవులకు నివాళులర్పించారు.

# మడపల్లి నుండి కాలినడకన మొక్కు తీర్చుకునేందుకు పెంచలకోనకు



**చేజర్ల జులై 29 ప్రభాతవార్త :** రాష్టంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతో ,అలాగే ముఖ్యమంత్రి గా చంద్రబాబు నాయుడు కావడం, ఆత్మకూరు నియోజకవర్గం శాసనసభ్యులుగా ఆనం రామనారాయణరెడ్డి, భారీ విజయంతో గెలుపొందడం. అనంతరం రాష్ట దేవాదాయశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించడంతో మండలంలోని మడపల్లి గ్రామానికి చెందిన యువత కాలి నడకన పెంచలకోనకు మొక్కులు తీర్చుకునేందుకు శనివారం తరలి వెళ్లారు. తరలి వెళ్ళినప్పుడు బోడిపాడులో గ్రామానికి విచ్చేసినప్పుడు గ్రామానికి చెందిన బిజెపినాయకులు బత్తల కృష్ణయ్య సంఘీభావం తెలిపారు. అలాగే ఆదూరుపల్లి గ్రామానికి చెందిన చీర్ల వెంకటేశ్వర్లు యువతకు సంఘీభావం తెలియజేశారు. ఈకార్యక్రమంలో మడపల్లి యూత్ పాల్గొన్నారు.

## విద్యాభ్యాసంలో బోధనోపకరణాలు కీలకపాత్ర



**వలేటివారిపాలెం జూన్ 29,ప్రభాతవార్త :** విద్యాభ్యాసంలో భోదనోపకరణంలు కీలక పాత్రపోషిస్తాయని పోకూరు పాఠశాల సీనియర్ ఉపాధ్యాయుడు ఏవీ రావు అన్నారు. శనివారం ఆయన తన విధినిర్వహణలో ఉపయోగిస్తున్న డిజిటల్ బోర్డు వలన ప్రయోజనాలను వివరించారు. ఈ భోదన విద్యార్థుల మనస్సుకు హత్తుకుపోతుందన్నారు. పోకూరులో ఇందుకు అవసరమైన పరికరాలను అన్ని తరగతులకు ఉపయోగిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయుడు రవీంద్ర అన్నారు.

## మధ్యాహ్నాబోజనపధకం పరిశీలన



**వలేటివారిపాలెం జూన్ 29,ప్రభాతవార్త :** విద్యార్ధులకు శుచిశుభ్రతతోపాటు నాణ్యతా ప్రమాణాలతో కూడిన ఆహారపదార్ధాలను విద్యార్ధులకు వండివడ్డిస్తున్నట్లు చుండి ప్రాధమికపాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎజ్‌దానీ బాషా తెలిపారు. శనివారం ఆయన ఆహారపదార్ధాలను నాణ్యతా ప్రమాణాలను పరిశీలించారు. పాత్రికేయులుతో మాట్లాడుతూ మధ్యాహ్నాబోజనపధకం తీరుతెన్నులు వివరాంచారు. చుండిలో ఈ కార్యక్రమం నిర్విఘ్నంగా సాగుతున్నట్లు చెప్పారు. బలోపేతమైన ఆహారవినియోగం మెరుగైన విద్యాబోధనకు సహకరిస్తుందన్నారు. ఇందులో బాగంగా చుండిలో మెనూ ప్రకారం అమలవుతున్న ఈ కార్యక్రమాన్ని విద్యార్ధులంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## 6688మందికి ఇంటివద్దనే పింఛను పంపిణీ



**వలేటివారిపాలెం జూన్ 24,ప్రభాతవార్త :** వలేటివారిపాలెం మండలంలోని 15 సచివాలయాల పరిధిలోని అన్నిరకాల పింఛనుదారులు 6688మంది ఉన్నారు. వీరికి రూ.4.4కోట్లు మేర పింఛను సొమ్మును ఆయా లబ్దిదారుల ఇండ్లవద్దనే జూలై1న అందించుటకు రంగం సిద్దం చేశారు. ఇందుకు సంబంధించిన విధులను వెల్ఫేర్ అసిస్టెంటు, డిజిటల్ అసిస్టెంటు, సర్వేయర్, మహిళాపోలీస్, అగ్రికల్చర్ అసిస్టెంటుతోపాటు అంగన్‌వాడీ సిబ్బందికి కేటాయించారు. ఈ మేరకు ఆయా గ్రామాలకు సంబంధించిన సొమ్మును సంబందిత పంచాయతీ కార్యదర్శులు బ్యాంకు నుంచి విత్‌డ్రా చేసి పంపిణీ సిబ్బందికి అప్పగిస్తున్నారు. ఇందులో బాగంగా నూకవరం కార్యదర్శి వేణుగోపాల్ శనివారం ఈ గ్రామానికి సంబందించిన సొమ్మును సిబ్బందికి అందచేశారు. ఈ కార్యక్రమాన్ని స్ధానిక ఎంపీడీవో రఫీక్ అహ్మద్ పర్యవేక్షిస్తున్నారు. ఈ పంపిణీ కార్యక్రమాన్ని సచివాలయసిబ్బందితోపాటు అంగన్‌వాడీవర్కర్లును నిర్వహించుటకు ఆదేశాలు జారీచేశామన్నారు. ఏ ఒక్క లబ్దిదారుడు సచివాలయాలు లేదా ఏ ఇతరకార్యాలయాల చుట్టూతిరగాల్సిన పనిలేదని ఆయన తెలిపారు. జూలై మాసంలో చెల్లించే మొత్తంతోపాటు ఏప్రిల్ నుంచి జూన్‌వరకు చెల్లించాల్సిన బకాయి రూ.3వేలును అదనంగా చెల్లిస్తున్నట్లు తెలిపారు. అంకభూపాలపురంకి 428మందికి 28.3లక్షలు, అయ్యవారిపల్లెకి 448మందికి, బడేవారిపాలెం 30.5లక్షలు, చుండికి 21.4లక్షలు, కలవల్లకి రూ.26.56లక్షలు, కొండసముద్రంకి రూ.31.7లక్షలు, నలదలపూరుకి రూ. 25.3లక్షలు, అత్తంటివారిపాలెంకి 26.87లక్షలు ,నూకవరంకి 26.7లక్షలు, 37లక్షలు, రూ.27లక్షలు, పోకూరుకి రూ.52.8లక్షలు, పోలినేనిచెరువుకు రూ.20.19లక్షలు, పోలినేనిపాలెంకు రూ.26.35లక్షలు, శాఖవరంకు రూ. రూ.32.71లక్ష, శామీరపాలెంకు రూ.22.40లక్షలు, వలేటివారిపాలెంకు రూ.35.57లక్షలు పంపిణీ చేయనున్నారు.

## వెంగారెడ్డిపాళెం వద్ద కందకాలు ఏర్పాటు
## ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట



**సంగం జూన్ 29 ప్రభాతవార్త :** సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామం సమీప ంలో పెన్నానదిలో ఇసుక అక్రమ తవ్వకా లపై అధికారులు చర్యలు చేపట్టారు. తహ సిల్దారు రమాదేవి ఆదే శాల మేరకు అక్రమ ఇసుక తరలి ంచేం దుకు ఇసుక వాహనాల రాకపో కలను కట్టడి చేసేం దుకు కందకాలు తవ్విం చినట్లు వీఆర్ఓ శోభన్‌బాబు తెలిపారు. కొంతమంది బుచ్చిరెడ్డిపాళెంకి సంబందించిన వారు వెంగారెడ్డిపాళెం వద్ద నుండి రాత్రిళ్ళు అక్రమంగా ఇసుక తలిస్తున్న విషయం తెలుసుకున్న రెవిన్యూ అధికారులు ఈ కంధకాలు ఏర్పాటు చేశారు.

## జులై 1 వ తేది నుండి ఇంటి వద్దనే పెన్షన్ పంపీణి

**చేజర్ల జూన్ 29 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జులై 1 వ తేది నుండి ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లను పెన్షన్ దారాల ఇంటి వద్దకు సచివాలయం అధికారుల వెళ్లి పెన్షన్ల నగదును పంపీణి చేయనున్నట్లు చేజర్ల ఎంపిడిఓ షేక్ .ఖరిముల్లాశనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా మండలంలోని 15 గ్రామ సచివాలయం పరిధిలో ఉన్న పెన్షన్ దారుల ఇందికి ఉదయం 6 గంటలకు వెళ్ళి నగదు పంపీణి చేయాలని తెలిపారు. అలాగే బ్యాంకులకు గాని ,సచివాలయాలకు గాని ఏ ఒక్క పెన్షన్‌దారులు వెల్లాల్సిన అవసరం లేదన్నారు. పెన్షన్‌దారులు బయట వున్నా జులై 1 వ తేదికల్లా సొంతగ్రామాలకు చేరుకోవాలని తెలియజేశారు.

## పెన్షన్‌దారుల ముంగిళ్లలోకి పెన్షన్లు పంపిణీ



**కావలి, జూన్ 29 ప్రభాతవార్త :** పెన్షన్‌దారుల ముంగిళ్లలోకి సచివాలయ సిబ్బంది వెళ్లి పెన్షన్ నగదును అందజేస్తారని కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్ తెలిపారు. కావలి మున్సిపల్ కార్యాలయంలో శనివారం కమిషనర్ మాట్లాడారు. జులై 1వ తేది పెన్షన్ కార్యక్రమాన్ని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ప్రారంభిస్తారన్నారు. సచివాలయ సిబ్బంది నేరుగా పెన్షనర్ల నివాసానికి వెళ్లి నగదును అందజేస్తారన్నారు. కావలి మున్సిపాల్టీ పరిధిలో 10 వేల 260 పెన్షన్లు వున్నాయన్నారు. వారికి 7 కోట్ల 6 లక్షల రూపాయలు పంపిణీ చేయాల్సి వుందన్నారు. అన్ని సచివాలయాల పరిధిలోని పెన్షనర్లకు సచివాలయ సిబ్బంది పెన్షన్లు అందజేస్తారన్నారు. సచివాలయ సిబ్బందికి సహకరించాలన్నారు.

## అప్రోచ్ రోడ్డులేక ఇబ్బందిపడుతున్న ప్రజలు



**వలేటివారిపాలెం జూన్ 29,ప్రభాతవార్త :** నేషనల్ హైవే వెంట గల గ్రామాలు, పాఠశాలల సమీపంలో అప్రోచ్‌రోడ్డు ఏర్పాటుచేయాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు. ఇవిలేక చాలా ఇబ ంది పడుతు న్నామని ఆవేదన వ్యక _ంచేస్తున్నారు. మండలంలోని మాలకొండ నుంచ చెర్లోపాలెం వరకు గల 167బి కందుకూరు-పామురు రోడ్డును నేషనల్ హైవే ఆప్ అథారిటీ ఆప్ ఇండియా నాలుగులేన్ల రహదారిగా విస్తరిస్తున్నారు. ఇందుకు సంబందించిన పనులను గత ఏడాది కాలంగా ముమ్మరంగా చేస్తున్నారు. ఇందులో బాగంగా రోడ్డును బాగా ఎత్తులేచింది. దీంతో రోడ్డుకి సమీపాన గల గ్రామాల, పాఠశాలలకు గల అప్రోచ్‌రోడ్డులు బాగా డౌన్ అయ్యాయి. ఈ ప్రాంతంలో జరుగుతున్న పనుల వలన రహదారి అంతా కంకరతో నిండిపోయింది. వాహనాలు పాదచారులు ప్రయాణిస్తున్నపుడు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ రోడ్డు వెంటగల పోకూరు హైస్కూలు వద్ద ఈ సమస్య విద్యార్ధులకు బాగా ఇబ్బందికరంగా ఉంది. ఈ సమీపాల్లో అప్రోచ్ రోడ్డు నిరి ్మంచాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికే కేజీబీవిద్యాలయం, మోడల్‌స్కూలు ఎదుట ఏర్పాటుచేశారు. అదేవిధంగా అత్తంటివారిపాలెం వద్ద సైడు వాల్స్ పనులు అధ్వానంగా ఉన్నాయి. కూనిపాలెం వద్ద డ్రైనేజి ఏర్పాటు మరిచిపోయారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన చెందుతున్నారు. తగిన చర్యలు తీసుకోవాలని నేషనల్ హైవే అధికారులుకు విజ్ఞప్తిచేస్తున్నారు.

## కార్పొరేషన్ ఎసిపి.ధనుంజయులరెడ్డి పదవీ విరమణ



**నెల్లూరు కార్పొరేషన్, జూన్ 29, ప్రభాతవార్త:** నెల్లూరు కార్పొరేషన్ లోని టౌన్ ప్లానింగ్ విభాగంలో విశిష్ట సేవలు అందించిన అసిస్టెంట్ సిటీ ప్లానర్ ధనుంజయులరెడ్డి పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. టౌన్ ప్లానింగ్ సెక్షన్ అధికారులు, ఉద్యోగులు శనివారం సాయంత్రం స్థానిక బి.ఎం కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సిటీ ప్లానర్ దేవి కుమారి, డిఆర్డిఎ పిడి సాంబశివరెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపి దేవి కుమారి మాట్లాడుతూ ఆయన ఉద్యోగ విధి నిర్వాహణలో ఎప్పుడు కోపము పడేవారు కాదని కొనియాడారు. ఉద్యోగంలో ఒక నిబద్ధత కలిగిన అధికారి అని వివరించారు. పనిలో నిర్లక్ష్యం ఉండదన్నారు. పి డి మాట్లాడుతూ ధనుంజయులు రెడ్డి మాకు దగ్గర బంధువులని ఆయన నాకు మంచి మిత్రులని తెలియజేశారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో పని చేయడం చాలా కష్టమైనప్పటికి భాగా పనిచేశారని వివరించారు. అనంతరం ఎసిపిని ముఖ్య అతిథులు, మంధుమిత్రులు, సహచర అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిపిఓ.దశయ్య, ప్రకాష్ బాబు, టౌన్ ప్లానింగ్ సెక్షన్ సూపరింటెండెంట్ కె.పద్మ, బిల్డింగ్ ఇన్సెపెక్టర్లు, సచివాలయం వార్డ్ ప్లానింగ్ సెక్రటరీలు, ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు పూర్వ విద్యార్ధులు 30వేలు వితరణ



**దుత్తలూరు, జూన్29, ప్రభాతవార్త :** దుత్తలూరు జిల్లా ప్రజాపరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్ధులు పాఠశాల అభివృద్ధికి 30వేల రూపాయలు వితరణ చేశ్రారు. 1993 సంవత్సరం 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్ధులు అందరు కలిసి ఆత్మీ సమావేశం నిర్వహించారు. పాఠశా అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ప్రస్తుతం వాటర్ ట్యాంక్ నిర్మాణం కొరకు ముప్పై వేల రూపాయలు పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. వంటగది నిర్మాణంకు తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దబ్బుగొట్టు చిన్న మస్తాన్, కె.ఆది లక్ష్మి ,కంభం శ్రీ నివాసులురెడ్డి, తిమ్మప్పగారి శ్రీ నివాసులురెడ్డి, సింగవరపు సుబ్బారెడ్డి ,శ్రీరామ్ నాగూర్‌బాబు , కృష్ణప్రసాద్, యనమల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా రొట్టెల పండుగ జరగాలి



**నెల్లూరు టౌన్, జూన్ 29, ప్రభాతవార్త :** రాష్ట్ర పండుగగా ప్రఖ్యాతిగాంచిన బారా షహీద్ దర్గా - స్వర్ణాల చెరువు రొట్టుల పండుగ అత్యంత వైభవంగా జరిగేందుకు సమిష్టిగా కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి కోరారు. శనివారం సాయంత్రం నెల్లూరు దర్గామిట్టలోని బారాషహీద్ దర్గా వద్ద రొట్టెల పండుగ ఏర్పాట్లను వివిధ శాఖల అధికారులతో కలిసి దర్గా, స్వర్ణాల చెరువు ప్రాంగణాలను పరిశీలించారు. జూలై 17వ తేదీ నుండి 21వ తేదీ వరకు ఐదు రోజుల పాటు జరిగే ఈ రొట్టెల పండుగకు వివిధ ప్రాంతాల నుండి అత్యధిక సంఖ్యలో భక్తులు హాజరవుతున్న దృష్ట్యా అన్ని సౌకర్యాలు సమకూర్చేందుకు అధికారులు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారని తెలిపారు. రొట్టెల పండుగకు సంబంధించి భక్తులకు ఎక్కడా కూడా కొరత లేకుండా ఎప్పటికప్పుడు పండుగ పూర్తయ్యే వరకు ప్రతి రోజు స్థానిక ముస్లిం పెద్దలతో కలిసి పర్యవేక్షించాలని, కావాల్సిన సౌకర్యాలను వెందువటే ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ పండుగ ఏర్పాట్ల విషయమై ఇప్పటి నుంచే అధికారులకు పలు సూచనలు, సలహాలు నెల్లూరు గ్రామీణ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అందజేస్తున్నారని పేర్కొన్నారు. వీలైనంత త్వరగా వచ్చే నెల 12వ తేదీ లోపల పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నామని ఆయన తెలిపారు. రొట్టెల పండుగకు పూర్తి స్థాయిలో మంత్రులు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కోటంరెడ్డి, అధికారుల సహకారంతో విజయవంతం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈద్గా కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు, ముస్లిం నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## డ్వామా అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం

**కందుకూరు, జూన్ 29.ప్రభాతవార్త :** కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శనివారం డ్వామా అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల సమీక్షలో బాగంగా డ్వామా కార్యాలయానికి వెళ్ళిన ఎమ్మెల్యేకు అధికారులు స్వాగతం పలికారు. ప్రధానంగా ఉపాధిహామీ పనులకు సంబంధించి గతంలో చేసిన పనులు పురోగతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ యేడాది చేపట్టబోయే పనుల వివరాలను అధికారులు ఆయా ప్రతిపాదనలను మండలాల వారీగా వివరించారు. రైతులకు ఉపయోగపడేలా వ్యవసాయ అనుబంద పనులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే ఎపిడి మృదులకు సూచించారు. గత ప్రభుత్వంలో జలకళ ద్వారా నియోజక వర్గం మొత్తం మీద 430 బోర్లు వేయగా కేవలం 5బోర్లుకు మాత్రమే మోటార్లు బిగించినట్లు అధికారులు తెలిపారు. విద్యుత్ లైన్‌లు లేకపోవడం, కాంట్రాక్టర్‌లు ముందుకు రాకపోవడం వంటి కారణాలమూలంగా మోటార్లు బిగించడంలో జాప్యం జరిగిందని ఎమ్మెల్యేకు వివరించారు. నూతన ప్రభుత్వం నిర్ణయం మేరకు తదుపరి కార్యాచరణ అమలుగురించి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులకు తెలిపారు. ఉద్యానవన పంటలు, మొక్కల పంపిణీ, ప్రభుత్వరాయితీలు, తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. డ్వామా ఎపిడి మృదుల, 5 మండలాల ఎపిఓలు, ఇసిలు, టిఎలు, కంప్యూటర్, ఇంజనీరింగ్ సిబ్బంది హాజరయ్యారు.

## టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడిని సన్మానించిన పెళ్లకూరు



**కోవూరు, జూన్ 29 ప్రభాతవార్త :** టీడీపీ కార్యాలయం మంగళ గిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో ఏపీ టీడీపీ అధ్యక్షుడుగా బాధ్యతలు స్వీకరి ంచిన పల్లా శ్రీ నివాస రావును టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి పెల్లకూరు శ్రీనివాసులురెడ్డి ప్రత్యే కంగా కలిసి శాలువా, పుష్ప గుచ్ఛంతో ప్రత్యేకంగా అభిన ందించారు. ఈ సంద ర్భంగా పలు విషయాలు చర్చించారు.

## పారిశుధ్యానికి ప్రజలు సహకరించాలి



**కోవూరు, జూన్ 29 ప్రభాతవార్త :** ప్రస్తుత సీజన్‌లో అంటువ్యాధులు ప్రబలకుండా కోవూరు గ్రామ పంచాయతీ రెండు పూటలా పారిశుధ్య సిబ్బంది ద్వారా పారిశుధ్య పనులు చేస్తుందని, ఇందుకు ప్రజలు కూడా పూర్తిస్థాయిలో సహకరించాలని సీనియర్ వార్డు సభ్యులు గాదిరాజు అశోక్‌కుమార్, ఇంతా మల్లారెడ్డిలు సూచించారు. కోవూరు పంచాయతీ పరిధిలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను శనివారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు తమ చెత్తా చెదారాలను మురుగు కాలువల్లో పడవేయకుండా పంచాయతీ ఏర్పాటు చేసిన చెత్త కుండీలను ఉపయోగించుకోవాలన్నారు. ప్రస్తుత సీజన్‌లో వ్యాధులు ప్రబలకుండా ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివకుమార్, పిచ్చిక మధుసూదన్‌రావు, తదితరులు ఉన్నారు.

## డి.శ్రీనివాస్ మృతికి పిసిసి అధికార ప్రతినిధి సంతాపం

**బిట్రగుంట, జూన్ 29 ప్రభాతవార్త :** పిసిసి మాజీ అధ్యక్షులు, మాజీ మంత్రి డి.శ్రీనివాస్ మృతికి పిసిసి అధికార ప్రతినిధి ఎల్.సురేష్‌బాబు ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలో, ప్రభుత్వంలో పలు కీలక పదవులు చేపట్టిన డి.శ్రీనివాస్ మృతి కాంగ్రెస్ పార్టీని తీరని లోటు అని తెలిపారు. ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## సచివాలయాల వారీగా సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి

**బిట్రగుంట, జూన్ 29 ప్రభాతవార్త :** బోగోలు మండలంలోని 16 గ్రామ సచివాలయాల ద్వారా సచివాలయ సిబ్బందిచే జులై 1వ తేదిన ఇంటింటికి లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రతా పెన్షన్లు వివిధ కేటగిరిల వారికి పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంపిడివో జమివుల్లా తెలిపారు. ఈ మేరకు నూతన ప్రభుత్వం అందించిన మార్గదర్శకాల మేరకు పంచాయతీ, సచివాలయ కార్యదర్శులు ఆయా సచివాలయ పరిధిలోని సిబ్బందిచే లబ్ధిదారుల ఇంటికే వెళ్లి పెన్షన్ మొత్తాన్ని పంపిణీ చేస్తారని తెలిపారు. 1వ తేది ఉదయం 6 గంటలకే ఈ ప్రక్రియ మొదలై సాధ్యమైనంత వరకు అదే రోజు పంపిణీ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగిందన్నారు. లబ్ధిదారు వద్ద అక్విటెన్స్ తీసుకొని వారికి తప్పనిసరిగా రసీదు అందజేయాలని ఆయన సూచించారు.

## రాధన్నను పరామర్శించిన కాకాణి

**కోవూరు, జూన్ 29 ప్రభాతవార్త :** కోవూరుకు చెందిన సీనియర్ వైసీపీ నాయకులు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డికి సంబంధించిన స్థలంలో ఏర్పాటు చేసిన ప్రహరీగోడను ఇటీవల జక్కంరెడ్డి భాస్కర్‌రెడ్డి అనే వ్యక్తి ధ్వంసం చేయడం విధితమే. ఈ మేరకు ఈ విషయం పలు పత్రికల ద్వారా తెలుసుకున్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి శనివారం రాధాకృష్ణారెడ్డి ఫోన్ ద్వారా పరామర్శించారు. మీ వెనుక మేము ఉన్నామని, పార్టీ కూడా ఉందని ఈ విషయంలో మీరు అధైర్య పడవద్దన్నారు. ప్రహరీగోడ ధ్వంసం చేసిన వారి చేతనే మరలా ప్రహరీ కట్టిస్తామని ఈ సందర్భంగా రాధాకృష్ణారెడ్డికి తెలియజేశారు. ఇ ందుకు ఆయన కాకాణి గోవర్ధన్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## పాలిటెక్నిక్ అడ్మిషన్లు ప్రారంభం

**కావలి రూరల్, జూన్ 29 ప్రభాతవార్త :** పాలిటెక్నిక్ స్పాట్ అడ్మిషన్లు వెబ్ కౌన్సిలింగ్ ద్వారా మొదటి దశ పూర్తయ్యాయని, రెండో దశ స్పాట్ అడ్మిషన్లు త్వరలో మొదలు కానున్నాయని పాలిటెక్నిక్ (ఇంజనీరింగ్ విద్య) చదువుకోవాలనే వారికి ఇదిఅద్భుత అవకాశమని దీనిని సద్వినియోగం చేసుకోవాలని కావలి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.సుశీల్‌కుమార్ ప్రియ తెలిపారు. మొదటి దశలో అడ్మిషన్లు అయిన వారికి పాలిటెక్నిక్ క్లాసులు ఈ నెల 19వ తేది ప్రారంభమైనాయని తెలిపారు. మొదటి దశ తర్వాత మిగిలిన సీట్లు అన్ని రెండో కౌన్సిలింగ్‌లో, స్పాట్ అడ్మిషన్లు ద్వారా భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు. కావున 10వ తరగతి ఉత్తీర్ణులు, ఇంటర్మీడియట్ (పాస్/ఫెయిల్), ఐటిఐ ఉత్తీర్ణులైన విద్యార్థులు స్పాట్ అడ్మిషన్లు ద్వారా కావలి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో చేరేందుకు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. స్పాట్ అడ్మిషన్ల దరఖాస్తులు ప్రిన్సిపాల్ కార్యాలయంలో అందుబాటులో వుంటాయని తెలిపారు. వివరాలకు 7989799136, 9908299081 సెల్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

## పింఛను నగదు తీసుకెళ్తున్న సచివాలయ సిబ్బందికి రక్షణ కల్పించిన పోలీసులు



**కావలి, జూన్ 29 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వం పింఛనుదారులకు పింఛను నగదు పంపిణీ నిమిత్తం సచివాలయ సిబ్బందికి కావలి వన్‌టౌన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ యం.రాజేష్, పోలీస్ సిబ్బంది రక్షణ కల్పించారు. శనివారం కావలి ఎస్‌బిఐ మెయిన్ బ్రాంచి నుండి సచివాలయ సిబ్బందికి పింఛను పంపిణీ చేసేందుకు 5 కోట్ల రూపాయలు నగదును విడుదల చేశారు. ఒక్కొక్క సచివాలయ పరిధిలో దాదాపు 20 లక్షల వరకు నగదు తీసుకెళ్తున్న సిబ్బందికి ఇబ్బంది లేకుండా పోలీసులు రక్షణ కల్పించారు. సచివాలయ సిబ్బందికి ఎస్కార్ట్‌ను ఏర్పాటు చేశారు.

## పింఛన్ పంపిణీకి సర్వం సిద్ధం

**కోవూరు, జూన్ 29 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని 16 సచివాలయాల పరిధిలో 371 క్లస్టర్‌లకు గానూ సోమవారం పింఛన్ల పంపిణీకి 216 మంది సచివాలయ ఉద్యోగులతో పాటు అంగన్‌వాడీ , ఆశా కార్యకర్తలను కూడా ఎంపిక చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఎంపీడీవో తెలిపారు. సోమవారం ఉదయం 6 గంటలకే వీరంతా ప్రతి ఇంటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మొత్తం మండలంలో 9665 మందికి 6,68,2500 నగదు పంపిణీ చేసేలా ఇప్పటికే ప్రణాళికలు కూడా రూపొం దించడం జరిగిందన్నారు. ఈవోపీఆర్డీ నాగూర్‌వలి, పంచాయతీ కార్యదర్శి కరుణ, తదితరులు ఉన్నారు.

## ఉదయగిరిలో గుర్తు తెలియని వక్తుల దాడిలో కారు ధ్వంసం




**ఉదయగిరి, జూన్29, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన ఉదయగిరిలోని నాగులభావి వీధిలో కారుపై గుర్తుతెలియని వక్తులు దాడి చేసి అద్దాలు పగలగొట్టారు. ఉదయగిరి ఎస్సై ఇంద్రసేనారెడ్డి తెలిపన వివరాల మేరకు మండ్ల రమేష్‌కు చెందిన కారును గతవారం కిందట ముందు భాగంలో ఉన్న అద్దం పగలగొట్టారని మరలా శుక్రవారం రాత్రి కారుకు వెనుక భాగంలో ఉన్న అద్దాన్ని ధ్వంసం చేశారని ఫిర్యాదు అందిందని తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తులు కక్ష పూరిత దాడులు చేస్తున్నట్లు తమకు అనుమానంగా ఉందని తమకు,తమ ఆస్తులకు తగిన రక్షణ కల్పించాలని పోలీసుశ్శాఖను ఆచరించడం జరిగిందని తెలిపారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

# టిప్పుసుల్తాన్ విగ్రహ స్థాపనకు అనుమతించొద్దు



**నెల్లూరు అర్బన్, జూన్29, ప్రభాతవార్త :** టిప్పుసుల్తాన్ విగ్రహ ఆవిష్కరణకు అనుమతించొద్దని బిజెపి నేతలు కలెక్టర్ కార్యాలయంలో ఇన్చార్జి డిఆర్ఓ బాపిరెడ్డికి వినపత్రం సమర్పించారు. వినతిపత్రంలో 17వ శతాబ్ధంలో టిప్పుసుత్తాన్ 8వేల ఆలయాలు ధ్వంసం చేశారని, కేరళలో నాలుగు లక్షల హిందువులను మతం మార్చారని మతం మారని హిందువులను సామూహిక ఊచకోత కోశారని పేర్కొన్నారు. వేద పడితులను ఉరితీయడంతో వారి కుటుంబాలు నేటికి కూడా మేల్కోట్ ప్రాంతంలో దీపావళి పండుగ జరుపుకోరన్నారు. భారతీయ జనతాపార్టీ టిప్పు సుల్తాన్ విగ్రహాలకు ఉత్సవాలకు వ్యతిరేకమని నేతు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు మిడతల రమేష్, దాసరి రాజేంద్ర ప్రసాద్, చిట్టిబాబు, సుధాకర్, రత్నం నాయుడు, దాంగేనారాయణ, రవి, కృష్ణ, నాగేంద్రసింగ్, ప్రభాకర్ యాదవ్, నారాయణయాదవ్, జయచంద్ర, లక్ష్మణరావు, సుజన తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం




**కావలి రూరల్, జూన్ 29 ప్రభాతవార్త :** రక్తదానం ప్రాణదానంతో సమానమని ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని జనవిజ్ఞాన వేదిక కావలి పట్టణ శాఖ గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ తెలిపారు. కావలి రవి నర్సింగ్ హెమ్‌లో శనివారం కావలి ప్రాంతీయ జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఈ నెల 30వ తేది ఆదివారం కావలి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించు రక్తదాన శిబిరం విషయమై పునఃసమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్, అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కావలి ఐయంఎ ఆధ్వర్యంలో ఆదివారం కావలి రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్‌లో జరిగే రక్తదాన శిబిరంలో ఎంత మేరకు దాతలు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేస్తారో అంచనా వేయడం జరిగిందన్నారు. రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్‌లో రక్త నిల్వలు తక్కువుగా వున్నందున ప్రజల అవసరార్థమై ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. రక్తదాతలు అధికంగా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యవర్గ సభ్యురాలు జి.కళ్యాణి, పట్టణ ఉపాధ్యక్షులు గాదిరెడ్డి మురళీకృష్ణ, గుణకల శివయ్య, సి.కల్లయ్య, సంయుక్త కార్యదర్శి ఎస్.కె.ఖాదర్‌బాషా, మండల అధ్యక్షులు ఎ.పద్మనాభం, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు బాబ్జి, మహ్మద్ అలీం, ఎస్.కె.రఫి అహ్మద్, సోమిశెట్టి బ్రహ్మయ్య, యం.వి.యస్.ప్రసాదరావు, మండవ వెంకట రమణయ్య, మొగిలిశెట్టి జమున తదితరులు పాల్గొన్నారు.

## విద్యా సామాగ్రి పంపిణీ



**వరికుంటపాడు, జూన్ 29, ప్రభాతవార్త :** మండలంలోని తూర్పు బోయమడుగుల పంచాయతీలోని అలీవేలు మంగాపురం ప్రాథమిక పాఠశాలలో తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు నాదెండ్ల పెద్ద నారయ్య, బూత్ కన్వీనర్ పావులూరి పుల్లయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యా సామాగ్రిని పంపిణీ చేశారు. విద్యార్థులకు అవసరమైన పెన్నులు, పెన్సిల్, నోటు పుస్తకాలు, పలకలు, బలపాలను తెలుగుదేశం పార్టీ నేతలు తమ స్వంత నిధులను వెచ్చించి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బాగా చదువుకొని పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమములో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలకృష్ణ మాట్లాడుతూ గ్రామస్తులు విద్యార్థులకు అవసరమైన సామాగ్రిని అందజేసి విద్యాభివృద్ధి కి కృషి చేస్తున్నారనీ కొనియాడారు. గ్రామ నాయకులు యేనుగంటి నరేంద్ర, నాదెండ్ల చిన్న నారయ్య, నాదెండ్ల రత్తయ్య, పులి మాలకొండయ్య, మాలకొండయ్య, దేవేండ్ల మాలకొండయ్య, వల్లపు పెంచలయ్య, గొల్లపల్లి ఏసుదాసు, నాగార్జున విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, జూన్ 29 ప్రభాతవార్త :** పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యాబుద్ధులు అందిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలను ఆయా కేంద్రాల పరిధిలో ఉన్న తల్లిదండ్రులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అంగన్‌వాడీ టీచర్ సౌభాగ్యవతి తెలిపారు. కోవూరు మండలం గంగవరం పంచాయతీ రామచంద్రాపురం గ్రామంలో విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో విద్యార్థులకు ఆట పాటలతో కూడిన విద్యతో పాటు బలవర్థకమైన పౌష్టికాహారం పాలు, పండ్లు, గుడ్లు అందజేయడం జరుగుతుందని, వాటితో పాటు గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహారం అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి జయరాజ్, తదితరులు ఉన్నారు.

## జనరంజక పాలన మొదలైంది



**జలదంకి, జూన్29, ప్రభాతవార్త :** చంద్రబాబు నాయుడు ఏలుబడిలో జనరంజక పాలన మొదలైందని అభివృద్ధి, సంక్షేమంతో రాష్ట్రం సుభిక్షం కాబోతుందని మాజీ మండల ఉపాధ్యక్షడు తల్లపనేని మధునాయుడు పేర్కొన్నారు. జలదంకి మండలం కేశవరం పంచాయతీలోని తిమ్మసము ద్రం గ్రామ సచివాలయంలో శనివారం అధినేతల ఫోటోల ఆవిష్కరణ కార్యక్రమం పండుగ వాతావారణంలో చేపట్టారు. మొదటగ నేతలు ప్రధాని నరేంద్రమోది, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి కొణెదల పవన్‌కళ్యాణ్, ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్‌ల పటాలకు గుమ్మడికాయల దిష్టితీసి హారతులిచ్చారు. అనంతరం ఎన్‌డిఎ కార్యకర్తల హర్షద్వానాలమద్య కేక్ కట్‌చేసి స్వీట్లు పంచిపెట్టారు. కార్యకర్తలు, నాయకుల కోలాహలం, నినాదాల మద్య ఫోటోలను ఆవిష్కరించారు. ఈసందర్బంగ మధునాయుడు మాట్లాడుతు ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో భాగంగ మొదటగ వృద్దులు, వికలాంగులు, అవ్వ, తాతల జీవితాలలో వెలుగులు నింపే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నా దని రేపు జూలై ఒకటిన పెంచిన పింఛన్ ఇవ్వబోతున్నారని తెలియజేశాడు. సచివాలయ సిబ్బంది ఉదయం ఆరు గంటలనుంచే నేరుగ వారి ఇళ్ళకు వెళ్ళి నగదు నగదు అందజేస్తారని తెలిపాడు. ఈకార్యక్రమం విజయవంతం అయ్యేందుకు మన నాయకులు సహాయ సహకారాలు అందజేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు చేరువయ్యేందుకు అందరితో మమేకమై పనిచేస్తామని స్పష్టంచేశారు. ఎంఎల్ఎ కాకర్ల సూచనలు సలహాలు ఎప్పటికప్పుదు పాటిస్తు ఆయన అడుగు జాడల్లో నడిచి అన్నివర్గాల ప్రజలలో మంచిపేరు తెచ్చిపట్టడమే ధ్యేయంగ పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈకార్యక్రమంలో నేతలు కంచర్ల వినోద్‌నాయుడు, గద్దే బ్రహ్మయ్య, చిన్నబ్బయ్య, మేకల మాలకొండయ్య, దివి కొండ లరావు కలగయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# నోట్ పుస్తకాలు పంపిణీ



**గుడ్లూరు, జూన్ 29, ప్రభాతవార్త :** గుడ్లూరు మండలంలోని రాళ్లపాడు ప్రాథమికపాఠశాలలో ఎస్ఎల్ఎన్ ప్రైవేటు లిమిటెడ్ అధినేత దగ్గుమాటి టి.సుబ్బారావు విద్యార్థినీ, విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్సిళ్లు, పెన్నులు, పలకలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా స్కూల్లో విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. అలాగే పాఠశాలకు ఆటస్థలం కూడా ఏర్పాటు చేయనున్నట్లు, సొంత నిధులతో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ వై.శ్రీను, వై.రమణయ్య, డి.యల్లయ్య, వై.దశరథ రామయ్య, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇంటి వద్దకే ఎన్టీఆర్ భరోసా పెన్షన్



**ఉలవపాడు, జూన్ 29, ప్రభాతవార్త :** జూలై 1వ తేదీ నుంచి అన్ని సామాజిక పింఛన్లు లబ్ధిదారులకు ఇళ్ల వద్దనే పంపిణీ చేస్తున్నట్లు ఎంపీడీఓ ఎన్.విజయ తెలిపారు. సార్వత్రిక ఎన్నికల అనంతరం వైకాపా ప్రభుత్వంలో పని చేసిన వాలంటీర్లను కొనసాగించాలా వద్దా అనేది ప్రభుత్వం వద్ద నుంచి ఆదేశాలు అందలేదన్నారు. దీంతో సచివాలయ ఉద్యోగులతో జూలై నెలలో ప్రభుత్వం ఇంటి వద్దనే పింఛన్లు అందించడానికి ఆదేశాలు జారీ చేసిందన్నారు. దీనికి గ్రామ సచివాలయంలోని అందరూ ఉద్యోగులను వినియోగించుకోనున్నట్లు ఆమె తెలిపారు. ఉలవపాడు మండలంలో అన్ని గ్రామ పంచాయతీలలో ఎన్టీఆర్ భరోసా అన్ని రకాల పెన్షన్లు 8558 మందికి సుమారు 57676000 రూపాయలు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కింద జూలై 1వ తేదీ ఉదయం 6గంటల నుంచి లబ్ధిదారులకు ఇళ్ల వద్దనే పింఛన్లు పంపిణీ చేస్తారని ఆమె తెలిపారు. లబ్ధిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని బ్యాంకుల వద్దకు వెళ్ళవద్దని ఆమె సూచించారు.

## పైప్‌లైన్ లీకేజీలపై ప్రత్యేక దృష్టి సారించాలి



**కోవూరు, జూన్ 29 ప్రభాతవార్త :** ప్రస్తుత సీజన్‌లో గ్రామాల్లో ఎక్కడా కూడా మంచినీటి పైప్‌లైన్ లీకేజీలు లేకుండా పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో శ్రీరామాంజనేయులు సూచించారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని పలు ప్రాంతాలను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు కూడా చెత్తాచెదారాలను తమ ఇష్టానుసారం ఎక్కడంటే అక్కడ పడవేయకుండా పంచాయతీ ఏర్పాటు చేసిన చెత్త కుండీలను ఉపయోగించుకోవాలన్నారు.

## కొండబిట్రగుంటలో ఊంజల్ సేవ



బిట్రగుంట, జూన్ 29 ప్రభాతవార్త బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం సహస్ర దీపాలంకరణ, ఊంజల్ సేవ నిర్వహించినట్లు ఆలయ ఇవో రాధాకృష్ణ తెలిపారు. ప్రత్యేక పూజలు అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం కూడా చేపట్టినట్లు ఆయన వివరించారు.

## భక్తుల కొంగు బంగారం శ్రీ మానసాదేవి



**వరికుంటపాడు, జూన్ 29, ప్రభాతవార్త** : తనను ఆరాధించిన భక్తుల పాలిట కొంగు బంగారం శ్రీ మానసాదేవి అమ్మవారి బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజు అమ్మవారు విశేషా పూజలందుకుంది. శనివారం అమ్మవారికి చండి హోమము నిర్వహించి, శ్రీ మానసాదేవి శ్రీ సూక్త సర్వసూక్త, నవ గ్రహ హోమములు, మహానివేదన తీర్థ ప్రసాదాలతో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల నియమ నిష్టలతో అమ్మవారిని దర్శించుకుని తమ కొరికలు నేరవేర్చు తల్లి అంటూ మొక్కులు మొక్కున్నారు. అనంతరం మహా అన్నధాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయాన్ని పలు రకాల పుష్పాలతో, విద్యుత్ ధీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ కార్యక్రమాలు చల్లా వంశస్థుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.

## పరిశుభ్రత చర్యల్ని స్వయంగా పరిశీలించిన మున్సిపల్ కమిషనర్





**కావలి, జూన్ 29 ప్రభాతవార్త** అంటువ్యాధులు ప్రబల కుండా పరిశుభ్రతా చర్యల్ని కావలి మున్సిపల్ కమిషనర్ జి. శ్రావణ్‌కుమార్ పర్యవేక్షించారు. శనివారం శానిటేషన్‌కు సంబంధించిన అటెండెన్స్, కంపోస్ట్ యార్డులు, మున్సిపల్ పార్కులు తదితర ప్రాంతాల్ని కమిషనర్ సిబ్బంది తో పరిశీలించారు. వెంగాయగారిపాళెం రోడ్డుకు ఇరువైపుల వున్న పిచ్చమొక్కలను, వ్యర్థాలను జెసిబి ద్వారా తొలగింపజేశారు. మురికి కాలువలను పరిశీలించి మురుగు నీరు పారుదలకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మలేరియా, డెంగ్యూ, డయేరియా తదితర వ్యాధులు సోకకుండా వుండేందుకు పరిశుభ్రత చర్యల్ని చేపట్టామన్నారు. మున్సిపల్ సిబ్బందికి ప్రజలు సహకరించాలన్నారు. ఈ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకునేందుకు సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ప్రజలు, వ్యాపారస్తులు చెత్తాచెదారాలు ఎక్కడ పడితే అక్కడ వేయకుండా మున్సిపల్ వర్కర్ల ట్రాక్టర్లకు అందజేయాలన్నారు. నీరు నిల్వ వుంచకూడదన్నారు. మురికి కాలువలలో కొబ్బరి బొండాలు తదితర వాటిని వేసి పారుదలకు అవరోదాలు కల్పించవద్దని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## నూరుశాతం ఫలితాల సాధనే ధ్యేయంగా ముందుకు సాగాలి



**కోవూరు, జూన్ 29 ప్రభాతవార్త :** ప్రతి సబ్జెక్ట్ ఉపాధ్యాయులు ఇప్పటి నుంచే ఒక ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకుని ఈ విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో నూరుశాతం ఫలితాల సాధనే ధ్యేయంగా ముందుకు సాగాలని ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి అన్నారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ పాఠశాల సమావేశ మందిరంలో శనివారం ఉపాధ్యాయులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులకు సంబంధించి ఇప్పటి నుంచే ఏ, బీ, సీ, డీ గ్రూపులుగా విభజించి సీ, డీ గ్రూపు విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాలన్నీ ఒక ప్రణాళికాబద్దంగా చేపట్టేలా దృష్టి పెట్టాలన్నారు. ఇప్పటికే పాఠశాలలో వెయ్యి మంది విద్యార్థులు దాటారని, ఆ సంఖ్య మరో వంద కూడా చేరే పరిస్థితి ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల ప్రత్యేక చొరవ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

## లోక్ అదాలత్‌లో424కేసులు పరిష్కారం



**కోవూరు, జూన్ 29 ప్రభాతవార్త :** కోవూరులోని కోర్టు ప్రాంగణంలో శనివారం నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్‌లో మొత్తం 424 కేసులు పరిష్కారమయ్యాయి. ఇందులో క్రిమినల్ కేసులు 360 కాగా..19 కేసులు సివిల్‌తో పాటు వివిధ బ్యాంకులకు సంబంధించిన కేసులుకేసులు45 పరిష్కారం కాగా.. దీనికి సంబంధించి 27 లక్షలు సెటిల్‌మెంట్ కావడం జరిగింది., .ఈ మెగా లోక్ అదాలత్‌లో బ్యాంకులు, ప్రత్యేకంగా లబ్ధిదారులతో చర్చించి మొండి కేసులను ఎట్టకేలకు పరిష్కారం చేసుకున్నారు ఈ మెగా లోక్ అదాలత్‌లో సీనియర్ సివిల్ జడ్జి పి. చైతన్య , అడిషనల్ జుడీషియన్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జె. కాత్యాయని, సభ్యులు న్యాయవాదులు ఎస్‌బీఐకి చెందిన కోవూరు, అల్లూరు, రాజుపాలెం, కొడవలూరు, ఇనమడుగు, సంగం, బ్రాంచిలకు చెందిన మేనేజర్లు, ఫీల్డ్ ఆఫీసర్లు ఉన్నారు.

## కోనలో వైభవంగా శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహుని కళ్యాణోత్సవం



పెంచలకోన(రాపూరు), జూన్29ప్రభాతవార్త ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారి కళ్యాణోత్సవం శనివారంపెంచలకోనలోని స్వామి వారి ఆస్థాన మండపంలో వైభవంగా నిర్వహించారు. ఇందులో బాగంగా తెల్లవారుజామునస్వామి వారి మూలమూర్తికి అభిషేకం, పూలాంగిసేవ, గోపూజ నిర్వహించారు. ఉదయం 10 గంటలకు స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి వారిని ఉభయదేవేరులతో కలసి శోబాయమానంగా ఆలంకరింప చేసిన తదుపరివే దపండితులు వేదమంత్రోచ్ఛరణల మద్య స్వామి అమ్మవార్ల కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రంస్వామి, అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి ఉత్సవం నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లకు సహస్ర దీపాలంకరణమండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గోని, స్వామి, అమ్మవార్లకళ్యాణోత్సవాన్ని తిలకించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన వసతి ఏర్పాట్లను ఆలయ డిప్యూటీకమీషనర్ విజయ సాగర్ బాబు, ఇతర సిబ్బంది పర్యవేక్షించగా, స్వామి వారి పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధానార్చకులురామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు శశి స్వామి, మధు స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి తదితరులు భక్తి శ్రద్దలతో నిర్వహించారు.






## నారాయణలో రాయితీతో దంత చికిత్సలు



నెల్లూరు జూన్ 29, ప్రభాతవార్త-వైద్యం డాక్టర్ల డేని పుర్కరించుకుని జూలై ఒకటి నుంచి నెలరోజుల పాటు తమ ఆసుపత్రిలో యాభై శాతం రాయితీతో అన్ని రకాల దంత వైద్య సేవలు అందిస్తున్నట్లు నారాయణ దంత వైద్యశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అజయ్ రెజినాల్డ్ తెలిపాడు. ఇందుకు సంబంధించిన వివరాలను శనివారం నారాయణ దంత వైద్యశాలలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో వెల్లడించాడు. ఈనెల రోజులపాటు ఉచిత కన్సల్టేషన్ ఉంటుందన్నారు. రూ.20వేలు ఖరీదు చేసే మెట ల్‌బ్రేస్‌ని రూ.10వేలకే అందిస్తున్నట్లు తెలిపారు. ఎత్తు, వంకర పళ్ళను సరిచేసే క్లిప్స్‌ని, సిరామిక్ బ్రాస్, సెల్ఫ్‌లైగేటింగ్ బ్రాస్, పంక్షనల్ అప్లయన్సెస్, క్లియర్ అలైనర్ తదితర ఖరీదైన వైద్యాన్ని కూడా 50శాతం రాయితీ ఉంటుందన్నారు. 9రకాల స్పెషాలిటీ దంత వైద్య సేవలు, 92మంది దంత వైద్యులతో సేవలందిస్తున్నామన్నారు. అత్యంత క్వాలిటీ గల మెటీరియల్‌ని దంత వైద్యంలో సమకూర్చుతూ కేవలం మెటీరియల్ ఖరీదును మాత్రమే తీసుకుంటున్నామని, మిగతా అన్ని రకాల సేవలను ఉచితంగా చేస్తున్నామన్నారు. అపాయింట్‌మెంట్ కొరకు 7331170047 ఫోనులో సంప్రదించవచ్చన్నారు. అనంతరం గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో దంత కళాశాల కో ఆర్డినేటర్ డాక్టర్ కేవి సునీల్, ఆర్థోడాంటిక్స్ విభాగాధిపతి డాక్టర్ మండవ ప్రసాద్, డాక్టర్ ఎస్ గౌరీశంకర్(ప్రొఫెసర్), డాక్టర్ జి వివేక్‌రెడ్డి, (ప్రొఫెసర్), నారాయణ గ్రూప్ ఏజీఎం, చౌకచర్ల భాస్కర్‌రెడ్డి, ఏఓ ఉన్నం అరవింద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాలన అంతా అస్తవ్యస్తం ...ఎవరి ఇష్టం వారిదే





**వరికుంటపాడు, జూన్ 29, ప్రభాతవార్త :** మహిళలకు చేయూత నిస్తూ మహిళా అభివృద్ధికి కృషి చేయాల్సిన వెలుగు కార్యాలయం లో పాలన అంతా అస్తవ్యస్తంగా మారి ఎవరి దారి వారిదే అనే విధంగా నడుస్తుంది. ఆ కార్యలయంలో పెత్తనం అంతా సీసీల కనుసన్నల్లో జరుగు తుండడం మండల అధికారులకు సైతం తలనొప్పిగా మారింది. శనివారం ప్రభాతవార్త ఆ కార్యాయాన్ని పరిశీలించగా 11.50 నిమిషా లకు కూడా సంబందిత అధికారులు హాజరుకాక పోగా అక్కడ ఒక్క సీసీ మాత్రమే విధుల్లో హాజరై ఉన్నారు. ఆ కార్యలయం లో ప్రతి రోజు అదే తంతు నడుస్తుందనే విమర్శలు గుప్పిస్తున్నాయి. మండల అధికారులు సైతం ఆ కార్యాలయం ఏమి జరుగుతుందో ఆరా తీసే పరిస్థితి లేదని , జిల్లా అధికారులు పట్టించుకునేవారు కరువైయారనీ ప్రజలు విమర్శిస్తున్నారు. లోన్లు కావాలన్న, స్త్రీ నిధి లోన్లు కాని ఆఖరికి కొత్తగా గ్రూపులు చేయాలన్నా ఆ కార్యాలయం చుట్టూ తిరగాల్సిందేనని బహిరంగంగా మహిళలు అంటున్నారు. గత ప్రభుత్వ హయంలో వెలుగు పథకానికి సంబందించిన నియోజకవర్గ స్థాయి అధికారి అధికార పార్టీ కి అతి దగ్గర వ్యవహరించడంతో మండలంలో వెలుగు సీసీ ల దగ్గర నుండి విఓఎ ల వరకు చిన్నపాటి పని కూడా చేయించుకోలేని పరిస్థితి నెలకొంది. కొత్త గ్రూపు ను చేయాలన్నా విఓఎలు తమ అధికార బలాన్ని చూపిస్తూ ఎవ్వరికి చెప్పుకుంటారో చెప్పుకొండి అనే రితిలో వ్యవహరించడం..సీసీ లకు ప్రజలకు మధ్య వారధిలా వ్యవహరిస్తూ లోన్లు ఇప్పించేటప్పుడు అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇక్కడ పని చేసి విఓఎ లు మండల స్థాయి ఉద్యోగిలా వ్యవహరించారు. ఇలా అనేక ఆరోపణలు ఉన్నా కనీసం ప్రభుత్వం మారిన ఎవ్వరిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి వెలుగు కార్యాలయాన్ని ప్రక్షాలన చేయాలని, అవినీతి ఆరోపణలు ఏదుర్కొంటున్న సిబ్బంది పై కఠిన చర్యలు తీసుకోవానీ మండల ప్రజానీకం కోరుతున్నారు.

## చుక్కల దుప్పిని జూ పార్కుకు తరలించేందుకు కృషి



చేజర్ల జూన్ 29 ప్రభాతవార్త వ్యవసాయం ప్రధాన వృత్తిగా గొర్రెల పెంపకం ప్రవృత్తిగా కొనసాగిస్తున్న ఒక కర్షకుడు మానవత్వం చాటిన వైనం ఇది. చేజర్ల మండల నాగుల వెల్లటూరు గ్రామానికి చెందిన బాణాల రవికుమార్ అనే రైతు గొర్రెలను మేత కోసం శుక్రవారం అడివికి తరలించాడు .గొర్రెలను ఇంటికి సాయింత్రం తిరుగుప్రయాణంలో ఒ చుక్కల దుప్పి వాటితో జత కలిసింది. ఇది గమనించిన రైతు యదావిధిగా తమ గొర్రెల ను గొర్రెల దొడ్డిలోకి తోలారు. కొద్దిసేపు తరువాత దొడ్డిలోకి వెళ్లిన రైతుకు చుక్కల కనిపించడంతో ఆశ్చర్య పోయాడు. ఈ సమాచారాన్ని మండల అటవీ శాఖ అధికారులకు చేరవేశారు. అయితే తన గొర్రెలలో దాగి వున్న చుక్కల దుప్పిని బయటకు పంపకుండా జూపార్కుకు పంపించాలని అటవీ శాఖ అధికారులకు అప్పగించారు. గ్రామస్తులు అటవీ శాఖ అధికారులను కోరడంతో చుక్కల దుప్పిని రాపూరు మండలం కండలేరు జూపార్కుకు తరలించారు. వీరితోపాటు రవికుమార్ కూడా జూపార్కుకు వెళ్లి దుప్పిని వదలి వచ్చాడు. గొర్రెలలో చేరిన దుప్పిని అడవిలో వదలి వేయకుండా అధికారులకు అప్పగించినందుకు రవికుమార్‌ని పలువురు అబినందించారు. ఈకార్యక్రమంలో అటవీశాఖ అధికారులు బాగ్యరాజ్, రాహుల్, జనార్దన్, నాగులు పాల్గోన్నారు.

## అంకితభావంతో సేవలందించండి



**నెల్లూరు, జూన్ 29, ప్రభాతవార్త - వైద్యం** అంకితభావంతో వైద్యులు రోగలకు సేవలందిస్తే వారి మన్ననలను పొందవచ్చని మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ బి. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం నగరంలోని మెడికల్ కళాశాలలోని ప్రిన్సిపల్ ఛాంబర్‌లో జూలై 1 డాక్టర్స్ డే ని పురస్కరించుకుని ప్రిన్సిపాల్ డాక్టర్ పి. శ్రీనివాసులు రెడ్డి వైద్యులకు, వైద్య విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు నేషనల్ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యునిగా ఎనలేని సేవలు అందించిన డాక్టర్ బిసి రాయ్ జయంతి వర్ధంతి ఒకే రోజు కావడం, వైద్యునిగా ముఖ్యమంత్రిగా ఆయన ఏనలేని సేవలందించారని తన చివరి రోజు వరకు వైద్యునిగా సేవలందించిన మహోన్నత వ్యక్తిని ఆదర్శంగా తీసుకుని ప్రతి సంవత్సరం జూలై 1వ తారీఖున నేషనల్ డాక్టర్స్ డే జరుపుకుంటున్నామన్నారు. ఈ సంవత్సరం నేషనల్ డాక్టర్స్ డే థీమ్ హీలింగ్ హ్యాండ్స్ కేరింగ్ హార్ట్స్ అని తెలిపారు. ఈ సందర్భంగా వైద్యులు రోగులకు చేస్తున్న సేవల గురించి వివరించారు. అలాగే డాక్టర్ బిసి రాయ్‌ని ఆదర్శంగా తీసుకుని రోగులకు అంకిత భావంతో సేవలందించాలని భావితరాల వైద్యులకు ఆయన సందేశాన్నిచ్చారు. నారాయణ విద్యాసంస్థల వ్యవస్థాపక చైర్మన్ డా. పొంగూరు నారాయణ ఆదేశానుసారం ఉత్తమ వైద్యులుగా తీర్చిదిద్దేందుకు అనుగుణంగానే తమ కళాశాలో విద్యా బోధన జరుగుతుందని, స్కిల్ డెవలప్మెంట్ వంటి కార్యక్రమాలను చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణ మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ విశ్వకుమార్, అకడమిక్ కో ఆర్డినేటర్లు, డాక్టర్ బిజు రవీంద్రన్, డాక్టర్ ఆషాలత, నారాయణ హాస్పిటల్ ఏజిఎం ఎసి శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## టిడిపి రాష్ట్ర అధ్యక్షులుగా పల్లా శ్రీనివాసయాదవ్



**బుచ్చి జూన్ 29 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నూతన అధ్యక్షులుగా పల్లా శ్రీనివాస్‌యాదవ్ బాధ్యతలు స్వీకరించడం శుభపరిణామమని చేనేత సొసైటీ మాజీ అధ్యక్షులు తాళ్ళ నరసింహస్వామి, కౌన్సిలర్ వైష్ణవి హర్షం వ్యక్తం చేశారు. శ్రీనివాస్‌యాదవ్ బాధ్యతలు స్వీకరించడం అంటే టిడిపిలో బిసిలకు పెద్ద పీట వేయడమనని ఆయన పేర్కొన్నారు. టిడిపి ఎప్పుడు బిసిల పక్షపాతి అనివారు. హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏనిర్ణయం తీసుకున్నా చారిత్రాత్మకంగా ఉంటుందని అన్నారు.

## రెడ్డి సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడుగా డాక్టర్ వింతా కృష్ణారెడ్డి



కావలి, జూన్ 29 ప్రభాతవార్త కావలి రెడ్డి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ సమావేశం శనివారం రాత్రి జరిగింది. నూతన అధ్యక్షుడుగా విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు, ప్రముఖ హోమియో వైద్యులు, వాస్తు ప్రముఖులు, అందరికి సుపరిచితులు డాక్టర్ వింతా కృష్ణారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రముఖ హోమియో వైద్యులు డాక్టర్ వింతా కృష్ణారెడ్డి రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులయ్యారన్న వార్త దావాలనంలా వ్యాపించడంతో పట్టణ ప్రముఖులు, అన్ని వర్గాల ప్రముఖులు అభినందలు తెలియజేయడంలో పోటీలు పడ్డారు.

**నూతన కమిటీ ఇదే...** కావలి రెడ్డి సంక్షేమ సంఘం నూతన కమిటీని ప్రకటించారు. అధ్యక్షులుగా డాక్టర్ వింతా కృష్ణారెడ్డి, గౌరవాధ్యక్షుడుగా యలమూరి కొండారెడ్డి, ఉపాధ్యక్షులుగా సురే మదన్‌మోహన్‌రెడ్డి, ఇస్కా విక్రమ్‌రెడ్డి, డాక్టర్ రామాల వెంకట నరసారెడ్డిలు ఎంపికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ కూరపాటి మాధవరెడ్డి, సహ కార్యదర్శిగా అంకినపల్లి రఘునాథ్‌రెడ్డి, కోశాధికారిగా బుర్లా శ్రీధర్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలుగా పూనూరు మాధవిరెడ్డి, ఉపాధ్యక్షురాలుగా రామాల లక్ష్మి, కార్యదర్శిగా కలికి శివప్రియలు ఎంపికయ్యారు. సంయుక్త కార్యదర్శులుగా చేజర్ల శ్రీనివాసులరెడ్డి, డాకా వెంకారెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి, మక్కే మధుసూదన్‌రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శులుగా పులిమి రామిరెడ్డి, ఆళ్ల వెంకారెడ్డి, వింతా బాలకృష్ణారెడ్డిలు ఎంపికయ్యారు. ఆడిట్ కమిటీ సభ్యులుగా సురే వెంకట కృష్ణారెడ్డి, సామంతులకిరణ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల కోటారెడ్డిలు నియమితులయ్యారు. కార్యవర్గ సభ్యులుగా కలికి గిరీష్‌రెడ్డి, చేవూరు శివకోటారెడ్డి, మాల కొండారెడ్డి, సురే మల్లికార్జునరెడ్డి, తోటిరెడ్డి రామకృష్ణారెడ్డి, బిజ్జం శివారెడ్డి, కొలకలపూడి మస్తాన్‌రెడ్డిలు ఎంపికయ్యారు.

**ప్రజలకు సేవ చేయడమే లక్ష్యం...** రెడ్డి సంక్షేమ సంఘం ద్వారా ప్రజలకు సేవ చేయడం జరుగుతుందని నూతన అధ్యక్షుడు డాక్టర్ వింతా కృష్ణారెడ్డి తెలిపారు. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. యువకులతో ఒకయూత్‌కమిటీని ఏర్పాటుచేసి ప్రజాసేవా కార్యక్రమాలుసజావుగా నడిపిస్తామన్నారు.